## క్లుప్తంగా

### చిన్నారులకు అన్నప్రాసన



**గన్నేరువరం:** మండలకేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నప్రాసన చేశారు. ఈసందర్భంగా సూపర్‌వైజర్ ఇష్రత్ మాట్లాడుతూ... పిల్లలు, బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం అందించడానికి ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మెను ప్రకారం వడ్డించాలని పేర్కొన్నారు. అనంతరం పిల్లల బరువు, ఎత్తును లెక్కించారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### విద్యార్థులు ఇష్టంతో చదవాలి



పరీక్ష ప్యాడ్లు అందజేస్తున్న సాగర్

**మానకొండూర్:** విద్యార్థులు ఇష్టంతో చదవాలని హమ్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు దనపురి సాగర్ అన్నారు. మండలంలోని చెంజర్ల ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు సంస్థ సభ్యులు శనివారం పరీక్షా సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడారు. రాబోయే వార్షిక పరీక్షల్లో విద్యార్థులు 9.8 జీపీఏ సాధిస్తే రూ.రెండు వేలకుపైగా పారితోషికం అందజేస్తామన్నారు. విద్యార్థులు ఇష్టంతో చదివితే ఉన్నత స్థాయిలో రాణిస్తారని సూచించారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి గోగూరి శ్రీధర్‌రెడ్డి, హెచ్‌ఎం పాల్గొన్నారు.

### పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న చైర్మన్, కౌన్సిలర్లు

**జమ్మికుంట:** మున్సిపల్ పరిధిలోని కేశవపూర్‌లో నిర్వహించే సమ్మక్క,సారలమ్మ జాతర పోస్టర్‌ను మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు, మున్సిపల్ వైస్‌చైర్మన్ దేశిని స్వప్న కోటి, పీఏసీఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ ఆధ్వర్యంలో శనివారం ఆవిష్కరించారు. జాతర ఏర్పాట్లు, ఇతర పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీపతి నరేశ్, భాస్కర్, బొద్దుల అరుణరవీందర్, ఎంపీపీ దొడ్డె మమత, పీఏసీఎస్ డైరెక్టర్ తిరుపతిరావు, జాతర శాశ్వత సభ్యులు పాల్గొన్నారు.

### ఉచిత వైద్యశిబిరం



శిబిరంలో పాల్గొన్న వైద్యసిబ్బంది

**శంకరపట్నం:** మండలంలోని మొలంగూర్‌లో శనివారం రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో రోగులకు రక్తపరీక్షలు, వ్యాధి నివారణకు మందులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సంస్థ చైర్మన్ కేశవరెడ్డి, రాధకృష్ణ, సుధాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

**కాలేజీలో..**

**సైదాపూర్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఎన్ఎస్ఎస్, ఆర్‌బీఎస్‌కే హుజూరాబాద్ టీమ్-ఏ ఆధ్వర్యంలో శనివారం వైద్యశిబిరం నిర్వహించారు. విద్యార్థులకు వివిధ పరీక్షలు చేశారు. రక్తం తక్కువ ఉన్నవారికి మందులు పంపిణీ చేశారు. పోషకాహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సత్యనారాంజనేయు, ఆర్‌బీఎస్‌కే వైద్య బృందం అనురాగరేఖ, శ్వేతరెడ్డి, శారద, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రాజశేకర్, అధ్యాపకులు భాస్కర్‌రాజు, రవి, రాజశేకర్, వినయ్, సుజాత పాల్గొన్నారు.

### బస్సులు ఆపాలని వినతి

**చొప్పదండి:** పట్టణంలోని మర్లవాడలో ఆర్టీసీ బస్సులు ఆపేలాని కోరుతూ ఒకటోవార్డు కౌన్సిలర్ అశోక్ శనివారం ఆర్టీసీ అధికారులకు విన్నవించాడు. స్టాప్ లేక విద్యార్థులు, మహిళలు రెండుకిలోమీటర్లు నడిచి వెళ్లాల్సి వస్తోందని అధికారుల దృష్టికి తీసుకువచ్చాడు. అధికారులు రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని అశోక్ తెలిపారు. ఆయన వెంట మునిగాల చందు, సంబోజి సునీల్, తదితరులు ఉన్నారు.

### జమ్మికుంట టౌన్ సీఐ బదిలీ?

**జమ్మికుంట:** జమ్మికుంట టౌన్ సీఐ బార్పటి రమేశ్ ఆకస్మికంగా బదిలీ అయ్యారు. కరీంనగర్ సీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని శనివారం ఆదేశాలు అందినట్లు తెలిసింది. హుజూరాబాద్ రూరల్ సీఐ సంతోష్‌కు జమ్మికుంట టౌన్ ఇన్‌చార్జిగా సీఐగా బాధ్యతలు అప్పగిస్తూ సీపీ అభిషేక్ మహంతి ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.

## వైద్యో నారాయణో హరి



తల్లిదండ్రులు జన్మనిస్తారు..డాక్టర్లు పునర్జన్మనిస్తారు. నిత్యం రోగులసేవలో తరిస్తారు. తనను నమ్ముకొని వచ్చినవారి ప్రాణాలను రక్షిస్తాడు. అందుకే పెద్దలు వైద్యో నారాయణోహరి అంటారు. అన్ని వృత్తుల్లోకెల్లా వైద్యవృత్తి పవిత్రమైనది.డాక్టర్ల సేవలు వెలకట్టలేనివి. మనకు ఏ అనారోగ్య సమస్య వచ్చినా, ప్రమాదాల్లో గాయపడి ప్రాణాపాయస్థితిలో ఉన్నా వారి ప్రాణాలు పణంగా పెట్టి కాపాడుతారు. అనేక మహమ్మారీల నుంచి మానవాళిని రక్షించడంలో ముందుంటారు. ఇటీవల ప్రపంచాన్ని వణికించిన కరోనాను జయించడంలో వారి సేవలు మర్చిపోలేనివి. ఈ వైద్యవృత్తిలో మగవారితో సమానంగా మహిళలు సేవలు అందిస్తున్నారు. ఫిబ్రవరి 3న జాతీయ మహిళా వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్ నియోజకవర్గాల్లోని ఆయా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అంటే వృత్తిగా కాకుండా మనుషుల ప్రాణాలను కాపాడే మహాశక్తిగా సేవ చేస్తున్న పలువురు మహిళా డాక్టర్లు వారి అభిప్రాయాలు 'సాక్షి'తో వెల్లడించారు.

### సేవాభావంతో వైద్య విద్యనభ్యసించాను



**జమ్మికుంట:** పేదలకు వైద్యం అందించాలనే సేవాభావంతో వైద్య విద్యనభ్యసించాను. మాది ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు పట్టణం. చెన్నైలో వైద్య విద్య పూర్తి చేశాను. ఎన్‌హెచ్‌ఎం (నేషనల్ హెల్త్ మిషన్) ద్వారా 2020లో తెలంగాణ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలిగా నియమకం పొందాను. 2020లో హుజూరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో డాక్టర్‌గా విధులు నిర్వహించాను. 2023లో జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి డిప్యూటేషన్‌పై వచ్చి సేవలు అందిస్తున్నాను. జమ్మికుంట ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్యను గణనీయంగా పెంచాం, పేదలకు వైద్యం చేయడం సంతోషంగా ఉంది.

– డాక్టర్ నందీతారెడ్డి, ఎంఎస్ ఓబీజీ, జమ్మికుంట

### అదృష్టంగా భావిస్తున్నా



**రామడుగు:** గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు వైద్య సేవలు అందించడం అదృష్టంగా భావిస్తున్నా. మహిళా వైద్యాధికారిగా ఎంతో మంది మహిళలకు నిత్యం సేవలు అందిస్తున్నాను. ఇలాంటి అవకాశం నాకు లభించడం గొప్ప సంతృప్తిని కలిగిస్తోంది. ప్రజలకు మరింతగా సేవలు అందించడం కోసం నా వంతుగా కృషి చేస్తాను.

– గ్రీష్మానియా గోపాల్‌రావుపేట
ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి, రామడుగు

## బాలల పరిరక్షణ కమిటీ సభ్యులకు శిక్షణ

**సైదాపూర్:** బాలల పరిరక్షణ కమిటీల విధి, విధానాలపై కమిటీ సభ్యులకు శనివారం మండల పరిషత్ కార్యాలయంలో కరీంనగర్ జిల్లా సంక్షేమ శాఖ సమగ్ర బాలల అభివృద్ధి విభాగం ఆధ్వర్యంలో సీడీపీవో అధ్యక్షతన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు స్నేహిత కార్యక్రమంతో మండలాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని సీడీపీవో భాగ్యలక్ష్మీ తెలిపారు. కమిటీ విధి, విధానాలు, బాలల హక్కులు, బాలకార్మికులు, బాల్యవివాహాల నిర్మూలన, లైంగిక వేధింపులు, భ్రూణ హత్యలు నిర్మూలన, విద్యాహక్కు చట్టం, వివిధ చట్టాలపైన గ్రామ స్థాయిలో అంగన్‌వాడీ టీచర్లు, పాఠశాలల ఉపాధ్యాయులు అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ ఆరోగ్యం సూచించారు. 18 ఏండ్ల లోపు పిల్లలకు సమస్యలు వస్తే, కమిటీ దృష్టికి లేదా డయల్ 100, 1098 నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, తహసీల్దార్ మంజుల, ఎంపీడీవో పద్మావతి, ఐసీడీఎస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సాదాసీదాగా సర్వసభ్య సమావేశం



సమావేశంలో ఎంపీపీ, ఎంపీడీవో,జెడ్పీటీసీ

**హుజూరాబాద్‌రూరల్:** పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం మండల అత్యవసర సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో జయశ్రీ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 15వ ఆర్థిక సంఘం నిధుల బడ్జెట్ రూపకల్పనపై ఈ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ఎంపీపీ ఇరుమల్ల రాణి మాట్లాడుతూ.. గ్రామాలాభివృద్ధికి 15వ ఆర్థిక సంఘం నుంచి నిధుల కేటాయింపు జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పడిదం బక్కారెడ్డి, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఓటరు లిస్టు అవకతవకలపై ఫిర్యాదు



ఫిర్యాదు చేస్తున్న బీజేపీ నాయకులు

**చొప్పదండి:** మండలంలోని ఓటరు లిస్టులో అవకతవకలు జరిగాయని, క్షేత్ర స్థాయిలో పరిశీలన జరపాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఈమేరకు నాయకులతో కలిసి తహసీల్దార్ కార్యాలయంలో శనివారం మెమోరాండం సమర్పించారు. చనిపోయినవారి పేర్లు ఓటరు లిస్టులో కొనసాగడం విడ్డూరంగా ఉందని, క్షేత్ర స్థాయిలో పరిశీలన జరపకుండానే బీఎల్‌వోలు ఓటరు లిస్టు రూపొందించడం తగదని, వివాహమై ఇతర గ్రామాల్లో ఓటు నమోదు చేసుకున్నవారి పేర్లు కూడా లిస్టులో ఉండటం అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట అని అన్నారు. కార్యాలయాలకు పరిమితమై కాగితాలు పూరించడం మినహా వాస్తవాలకు ప్రతిబింబించడం లేదన్నారు. వెంట కిట్టుగౌడ్, వీరేశం, రవి, రాములు, గంగరాజు, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

### సీసీ రోడ్లు నిర్మించాలి

**చొప్పదండి:** పట్టణంలోని బీసీ కాలనీలో సీసీరోడ్లు నిర్మించాలని పద్మశాలీ వీవర్స్ సొసైటీ సభ్యులు శనివారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు వినతిపత్రం అందించారు. వీవర్స్ భవనానికి ప్రహరీ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రామయ్య, శంకరయ్య, నాగభూషణం, గౌరయ్య, సురేశ్, వైకుంఠం, గంగరాజు, రాజేశం,మహేశ్ పాల్గొన్నారు.

### నిధులు విడుదల చేయాలి

**వీణవంక:** దళితబంధు రెండో విడుత నిధులు విడుదల చేయాలని దళిత బంధు సాధన సమితి సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు. ఈమేరకు మండల కేంద్రంలో శనివారం మాట్లాడారు. మొదటి విడతలో రూ.5లక్షలు మంజూరయ్యాయని, మిగితా రూ.5లక్షలు ఇంతవరకు మంజూరు కాలేదని వాపోయారు. ఎంతో మంది దళితులు రెండో విడుత కోసం ఎదురు చూస్తున్నారని, కొత్త ప్రభుత్వం ఏర్పడినా ఇంతవరకు దళితబంధుపై స్పందించడం లేదని వెంటనే రెండో విడుత నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వంశీ, శ్రావణ్, రాజేశ్వరి, స్వప్న, సుధాకర్ ఉన్నారు.

### సన్మానం

**మానకొండూర్:** చిగురుమామిడి మండలంలోని ముదిమాణిక్యంలో పార్టీలకు అతీతంగా పదవీకాలం ముగిసిన గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులను శనివారం సన్మానించారు. జీపీ కార్యాలయం వద్ద మాజీ సర్పంచ్ జక్కుల రవితో పాటు ఉప సర్పంచ్ ముంజ శిరీషప్రకాశ్ దంపతులు, వార్డు సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పదవులకు మాత్రమే విరమణ అని ప్రజాసేవకు కాదని పేర్కొన్నారు.

### మద్యం పట్టివేత

**గన్నేరువరం:** మండలంలోని పారువెల్ల గ్రామంలో శనివారం అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా పట్టుకున్నామని పోలీసులు తెలిపారు. రెండు బెల్టు షాపుల్లో సుమారు రూ.తొమ్మిది వేలు విలువ చేసే మద్యం స్వాధీనం చేసుకున్నామని వివరించారు. ఈ దాడుల్లో ఏఎస్సై లక్ష్మీనారాయణ, హెడ్‌కానిస్టేబల్ తీగల సంపత్, అంజయ్య, భూమయ్య, వెంకన్న పాల్గొన్నారు.

### విజయవంతం చేయండి

**శంకరపట్నం:** తిమ్మాపూర్ మండలం అల్లునూర్‌లో 5న నిర్వహించే మానకొండూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు గంట మహిపాల్ కోరారు. ఈసమావేశంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు, మాజీ ఎంపీ వినోద్‌కుమార్, రసమయి బాలకిషన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీఆర్ హాజరు అవుతారని తెలిపారు.

**గన్నేరువరం:** అల్లునూర్‌లోని శ్రీలక్ష్మీనరసింహా గార్డెన్‌లో సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు గంప వెంకన్న తెలిపారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో నాయకులు సుధాకర్, లక్ష్మణ్, మహేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నగేష్, మొండయ్య పాల్గొన్నారు.

### 'గావ్ చలో'పై అవగాహన

**ఇల్లందకుంట:** బీజేడీఈఈ జాతీయ శాఖపిలుపు మేరకు మండల కేంద్రంలో శనివారం గావ్ చలో అభియాన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పుప్పాల రఘు హాజరై మాట్లాడారు. పీఎం నరేంద్ర మోదీ నాయకత్వంలోపదేళ్లుగా దేశంఎంతో అభివృద్ధి సాధించిందని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి రమేష్, ఎండీ షఫీఖాన్, కంకణాల రవీందర్‌రెడ్డి, అబ్బిడి తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, మట్టపవన్‌రెడ్డి, నర్ర మధుకర్‌రెడ్డి, సమ్మయ్య, జగన్‌రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

**మానకొండూర్:** త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గావ్‌చలో అభియాన్‌కార్యక్రమాన్ని చేపట్టినట్లు బీజేపీ చిగురుమామిడి మండలకన్వీనర్ పైడిపెల్లి శ్రీనివాస్ తెలిపారు. శనివారం మాట్లాడారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈనెల 5 నుంచి 8వ తేదీ వరకు గ్రామాల్లో బూత్‌ల వారీగా కార్యకర్తలను కలిసి కమిటీ సమావేశాలు నిర్వహించి, కొత్త ఓటర్లను నమోదు, వాట్సాఫ్ గ్రూపులు ఏర్పాటు, ఓటరు జాబితాపై సమీక్షా నిర్వహించి గత ఎన్నికల్లో బీజేపీకి వచ్చిన ఓట్లు ఆధారంగా ఎన్నికల ప్రచారం చేస్తామన్నారు.

## సమాచారం

### నేడు విద్యుత్ సరఫరా బంద్



**హుజూరాబాద్‌రూరల్:** పట్టణంలో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టౌన్ ఏఈ మండ శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ విద్యుత్ వైర్ల మరమ్మతుల కారణంగా కరెంట్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

### జక్కె పద్మకు డాక్టరేట్



**జమ్మికుంట:** మండలంలోని తనుగుల గ్రామానికి చెందిన కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు విభాగం పరిశోధకురాలు, జక్కె పద్మకు కాకతీయ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి. మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించినట్లు శనివారం తెలిపారు. ఈసందర్భంగా పద్మ నల్లగొండ జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకురాలిగా విధులు నిర్వర్తిస్తున్నారు. తిక్కన మహాభారతం, మౌసల నుంచి స్వర్గారోహణ పర్వం వరకు విమర్శనాత్మక పరిశీలన అనే అంశంపై విశ్రాంతాచార్యులు యాదగిరి పర్యవేక్షణలో పద్మ పీహెచ్‌డీ పూర్తి చేశారు. ఈ సందర్భంగా బోధనా, బోధనేతర పరిశోధకులు, విద్యార్థులు ఆమెకు అభినందనలు తెలిపారు.

### జిల్లా స్థాయి పోటీల్లో చెల్పూర్ విద్యార్థుల ప్రతిభ



మెమెంటోలతో విద్యార్థులు

**హుజూరాబాద్‌రూరల్:** జిల్లా స్థాయి సాంఘికశాస్త్ర ప్రతిభా పోటీల్లో చెల్పూర్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని హెచ్‌ఎం అనురాధ శనివారం తెలిపారు. జిల్లా కేంద్రంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాల ఆవరణలో రాష్ట్ర సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు జిల్లా స్థాయి ప్రతిభా పోటీలు నిర్వహించగా వరనిధి, పి.తేజస్విని అత్యుత్తమ ప్రతిభను కనబర్చి హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర సాయి పోటీలకు ఎంపికయ్యారని పేర్కొన్నారు.

### సీఎం రేవంత్‌రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

**వీణవంక:** సీఎం రేవంత్‌రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మాసాడి చొక్కరావు అన్నారు. మండలంలోని బేతిగల్ గ్రామంలో శనివారం మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను అప్పులకుప్పగా చేసిందని, వారి హయాంలోనే తెలంగాణ కుంటిపడిపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్నారని, ఎవ్వరు ఎన్ని కుట్రలు చేసిన రాబోయే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుస్తుందని, ఆరు గ్యారంటీలను త్వరలోనే అమలు చేస్తుందని ప్రజలు కాంగ్రెస్‌వైపే ఉన్నారని పేర్కొన్నారు.

### ఫ్రెషర్స్ డే హంగామా



**హుజూరాబాద్‌రూరల్:** మండలంలోని సింగాపూర్ గ్రామం వీఎస్ఆర్ డిగ్రీ కళాశాల ప్రథమ సంవత్సర విద్యార్థుల ఫ్రెషర్స్ డే శనివారం ఆకట్టుకుంది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కిట్స్ కళాశాల ప్రొఫెసర్ వి. రాజేశ్వర్‌రావు హాజరై మాట్లాడారు. విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో ముందుకు వెళ్లాలన్నారు. పోటీ ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థులు స్కిల్స్ పెంపొందించుకోవాలన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హనుమకుమార్,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### చాయ్ తాగుతూ.. సమోసా తింటూ



**హుజూరాబాద్:** పట్టణంలో బీఆర్ఎస్ కృతజ్ఞత సభకు హాజరై వెళ్లే క్రమంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉన్న ఓ హోటల్‌లో మాజీ ఎంపీ వినోద్‌కుమార్, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్‌రెడ్డి బీఆర్ఎస్ నాయకులతో కలిసి చాయ్ తాగి, సమోసా తిన్నారు. హోటల్ వద్దకు వచ్చిన ప్రజల బాగోగులు అడిగి తెలుసుకున్నారు.

## పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



మాట్లాడుతున్న నరసింహరాజు



గన్నేరువరంలో...

**జమ్మికుంట:** కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ జిల్లా కార్యదర్శి చెన్నమాదవుని నరసింహరాజు అన్నారు. శనివారం పట్టణ అధ్యక్షుడు జీడీ మల్లేశ్ ఆధ్వర్యంలో వర్క్‌షాపు కార్యక్రమాన్ని నిర్వహించారు. పీఎం నరేంద్రమోదీ సుపరిపాలన, కేంద్ర ప్రభుత్వ ప్రజాసంక్షేమ పథకాలు తెలియజేస్తూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రావడానికి సహరించాలని కోరారు. కార్యక్రమంలో పల్లపు రవి, తిరుపతి శ్రీనివాస్, ఠాగూర్ రాజేశ్, మోతె స్వామి, తూడి రవిచంద్రరెడ్డి, మోడెం రాజు, ఠాగూర్ రాకేశ్, రాజేష్, గండికోట సమ్మయ్య, కొమ్ము అశోక్, కొండ్లే నాగేష్, రాచపల్లి ప్రశాంత్ పాల్గొన్నారు.

**గన్నేరువరం:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ఇనుగొండ నాగేశ్వర్‌రెడ్డి, మానకొండూర్ నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల జగన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు నగునూరి శంకర్ ఆధ్వర్యంలో గావ్‌చలో (పల్లెకు పోదాం) అభియాన్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఫిబ్రవరి 4 నుంచి 11వ తేదీ వరకు మండలంలో కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి గ్రామానికి ప్రవాసి కార్యకర్తలు వెళ్లి సంఘ్ పరివార్ నాయకులు, కార్యకర్తలు కలుసుకోవడంతో పాటు ధార్మిక ప్రదేశాలను సందర్శించాలన్నారు. ప్రజల సంక్షేమం, దేశాభివృద్ధి ప్రధాని మోదీకే సాధ్యమన్నారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గసభ్యుడు మచ్చ బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి పర్శరాం, బండి తిరుపతి, మునిగంటి సత్తయ్య, గంగాధర తిరుపతి, గడ్డం సుమిత్‌రెడ్డి, చిగురు సంజీవ్, ఆటికం రామచంద్రం, బుర్ర రవి పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికం

### శ్రీసీతారాముల కల్యాణానికి 'గోటితో ఒలిచిన తలంబ్రాలు'



ధాన్యం ప్యాకెట్లు అందజేస్తున్న నిర్వాహకులు

**జమ్మికుంట:** మున్సిపల్ పరిధిలోని రైల్వేస్టేషన్ రామాలయంలో అఖిల భారత హన్‌మాన్ ప్రచారకులు రాములుస్వామి, ఆలయ అర్చకులు వెంకటేశ్వరాచార్యుల ఆధ్వర్యంలో శ్రీసీతారాముల కల్యాణానికి గోటితో ఒలిచిన తలంబ్రాల(అక్షింతలు) కోసం భక్తులకు ధాన్యం(వడ్లు)ప్యాకెట్లను శనివారం అందజేశారు. ఈసందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేకంగా ధాన్యాన్ని గోటితో ఒలిచి అక్షింతలు చేసి శ్రీసీతారాములు కల్యాణానికి వినియోగించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కొడ్లె పాపయ్య, ఇంద్రారెడ్డి, రాయికంటి రవీందర్, రామిని రమేశ్, వెంకటేశ్వర్లు, గుండా తిరుపతయ్య భక్తులు పాల్గొన్నారు.

## జాబ్‌మేళాకు విశేష స్పందన



హుజూరాబాద్: విద్యార్థులతో ప్రిన్సిపాల్, అధ్యాపకులు



కిట్స్‌లో..

**హుజూరాబాద్:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. ఇందిరాదేవి తెలిపారు. వివిధ కళాశాలల నుంచి దాదాపు 200 మంది విద్యార్థులు హాజరుకాగా డిగ్రీ ఉత్తీర్ణులైన 80 మంది విద్యార్థులకు ఉద్యోగాలు లభించనున్నాయని, ఇది కళాశాలకు గర్వకారణమన్నారు. ఆక్సిస్‌బ్యాంక్, ఐసీఐసీఐ, సెక్యూరిటీస్, ఎస్ బ్యాంక్, డెలివరీ మొదలైన సంస్థలలో ఉద్యోగాలకు వివిధ పరీక్షలు నిర్వహించి ఎంపిక చేసినట్లు బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్ వినయ్, ఎగ్జిక్యూటీవులు కుమార్, ప్రణయ్ తెలిపారు. కెరీర్ గైడెన్స్ సెల్ కన్వీనర్ ఎస్.మధు ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించామని, విద్యార్థులు వివిధ బ్యాంకుల్లోని ఉద్యోగాలకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి.లక్ష్మీనరసింహమూర్తి, ఐక్యూ ఏసీకో ఆర్డినేటర్ డా.పి దినకర్, అకాడమిక్ కో ఆర్డినేటర్ డా.జి.శ్రీనివాస్, ఉపన్యాసకులు ఉదయ శ్రీ,, గొడిశాల పరమేశ్, శ్యామలాదేవి, రాజ్‌కుమార్, హ రిప్రసాద్, రమేశ్, స్వప్న, స్వరూప, బోధనేతర సిబ్బంది రాజ్ కుమార్, శ్రీలత, రమేశ్, స్పందన పాల్గొన్నారు.

**హుజూరాబాద్‌రూరల్:** మండలంలోని సింగాపూర్ గ్రామం కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ఏజీఐ గ్లాస్ ప్యాక్ కంపెనీ ఇంటర్వ్యూలు నిర్వహించింది. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ కందుకూరి శంకర్ మాట్లాడుతూ ఉద్యోగంలో చేరిన తర్వాత కంపెనీ లక్ష్యాలకు అనుగుణంగా మెరుగైన ప్రతిభను చూపితే ఉద్యోగంలో రాణిస్తారని తెలిపారు. తల్లిదండ్రులు, కళాశాలకు మంచిపేరును తీసుకరావాలన్నారు. అనంతరం కంపెనీ నిర్వహించిన పరీక్షలో 20 మంది ఉత్తీర్ణులై ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ఉపాధి శిక్షణ అధికారి డాక్టర్ విజయలక్ష్మీ తెలిపారు. కార్యక్రమంలో అకాడమిక్ ఇన్‌చార్జి జి. మల్లయ్య ప్లేస్‌మెంట్ సహాయకులు బాలభాస్కర్, ట్రెనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ మెకానికల్ కోఆర్డినేటర్ వంశీకృష్ణ ఉన్నారు.

## రైతులతో ముఖాముఖి



మాట్లాడుతున్న శాస్త్రవేత్త వెంకట్రావు

**తిమ్మాపూర్:** మండలంలోని మొగిలిపాలెంలో జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో శనివారం రైతులతో శాస్త్రవేత్తలు ముఖాముఖి సమావేశమయ్యారు. ముఖ్య అతిథిగా శాస్త్రవేత్త నీలం వెంకట్‌రావు హాజరై మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితిలో వరిని మొగి పురుగు ఆశించిందన్నారు. కాండం తొలుచు పురుగు, సల్ఫేట్ దుష్ప్రభావాలను వివరించారు. మొగి పురుగు నివారణకు కార్టప్ క్లోరైడ్ 50 శాతం 49 (ఎస్.సీ) వివరిస్త లేదా కార్టప్ డ్రైక్లోరైడ్ గులికలు లేదా క్లోరాథానిల్ ప్రాస్టిక్, సల్ఫేడ్ చల్లాలన్నారు. పొలాన్ని ఆరబెట్టి జింక్ సల్ఫేడ్ 19:19:19 ని ఇతర నీటి కరిగే ఎరువులను పిచికారి చేయాలి అని సూచించారు. రాంద్రారావు దేశీ మాట్లాడుతూ డీల్లాలకు శిక్షణను ఇస్తు రైతులకు నాణ్యమైన అవసరానికి సరిపడా ఎరువులు, పురుగు మందులు ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఏవో జె. సురేందర్, ఏఈవో ప్రవీణ్, ఆత్మ ఏటీఎం డి. అర్చన, రాజిరెడ్డి, వంట సమ్మయ్య, సాయిల్ల తిరుపతి, మల్లారెడ్డి పాల్గొన్నారు.